ప్రజాశక్తి

శనివారం 23 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

'క్విస్' విద్యార్థుల వద్ద గంజాయి స్వాధీనం

విచారణ చేస్తున్న సెబ్ పోలీసులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు పరిధిలోని క్విస్ ఇంజినీరింగ్ కాలేజికి చెందిన ఇద్దరు విద్యార్థుల వద్ద సెబ్ పోలీసులు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న ఘటన శుక్రవారం జరిగింది. స్థానిక 60 అడుగుల రోడ్డులోని ఓ లాడ్జిలో క్విజ్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు గంజాయి ప్యాకెట్లతో ఉన్నట్లు సెబ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో సెబ్ పోలీసులు హుటాహుటిన ఆ లాడ్జికి వెళ్లి ఇద్దరు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 50 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించగా ఆ ప్యాకెట్లను తమకు విక్రయించిన అతని వివరాలు తెలిపారు. పోలీసులు అతడిని కూడా అదుపులోకి తీసుకొని అతని వద్ద మరికొంత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ గంజాయి ఇంకా ఎంత మంది విద్యార్థుల వద్దకు చేరిందనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

అతి వేగమే..మృత్యుపాశమై..

- ఆటోను ఢీకొన్న కారు...
- ఆరుగురు దుర్మరణం
- మృతుల్లో ఇద్దరు అన్నదమ్ములు
- ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-పెద్దారవీడు, మార్కాపురం

అతివేగంతో పాటు నిర్లక్ష్యంగా కారు నడుపుతూ ఆటోను ఢీకొట్టడంతో ఆరుగురు మృతిచెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు అన్నదమ్ములు కావడంతో ఆ తల్లిదండ్రులను ఓదార్చటం ఎవరి తరమూ కాలేదు. ఈ ప్రమాదం పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు గ్రామ సమీపంలోని ఎస్ఆర్ పెట్రోల్‌బంకు వద్ద అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేపై శుక్రవారం సాయంత్రం జరిగింది.

గుంటూరుకు చెందిన రాయ వెంకటేశ్వర రావు (52), రాయ నాగేశ్వరరావు(48) ప్రకాశం జిల్లాలోని కొమరోలులో గృహ ప్రవేశం వేడుకలో పాల్గొని కారులో తిరుగు ప్రయాణమయ్యారు. అతివేగంగా కారు నడపడంతో దేవరాజుగట్టు వద్ద గల ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగే క్రమంలో ఎస్ఆర్ పెట్రోల్ బంకు వద్ద కారు అదుపు తప్పింది. అదే సమయంలో త్రిపురాంతకం వైపు నుంచి మార్కాపురం వైపు వెళుతున్న ఆటోను ఢీకొంది. ఆటోను ఢీకొట్టిన తరువాత కూడా కారు వేగం అదుపు కాలేదు. సుమారు 100 మీటర్ల దూరం వరకు కారు ఆటోను వేగంగా నెట్టుకుంటూ వెళ్లింది. సమీపంలో ఇనుప హోర్డింగ్ పోల్స్‌ను తట్టుకొని ఆగిపోయింది. అప్పటికే ఆటోలో డ్రైవర్‌తో పాటు ఏడుగురు ప్రయాణిస్తున్నారు. వారిలో మార్కాపురం పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ షేక్ అబిద్దాషాన్ (బాబు) (46), ఆటోలో ప్రయాణిస్తున్న త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామానికి చెందిన ఎనిబెర అభినయ్ (12), కారులో ప్రయాణిస్తున్న వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు కూడా అక్కడికక్కడే మృతిచెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న పెద్దదోర్నాల మండలంలోని గంటవానిపల్లె గ్రామానికి చెందిన ఉప్పలపాటి దానియేలు, దూపాడుకు చెందిన ఎనిబెర రత్నతేజ, కర్నూలు జిల్లా బి.తాండ్రపాడు మండలంలోని మంగళగిరి కాలనీకి చెందిన ఎల్లూరి మైథిలి, అదే జిల్లాలోని బేతంచెర్లకు చెందిన షేక్ ముసీదా, విద్యార్థి ఖలీద్ కమెరన్ తీవ్రంగా గాయపడగా వారిని హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో రత్నతేజ (9), దానియేలు(40) మృతిచెందారు. మిగిలిన వాళ్లకూ కాళ్లు, చేతులు విరిగిపోయాయి. మార్కాపురం డిఎస్‌పి జి.వీరరాఘవరరెడ్డి, పెద్దారవీడు ఎస్ఐ రాజ్‌కుమార్, ఎంవిఐ కె.మాధవరావు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నుజ్జునుజ్జయిన ఆటో, మృతిచెందిన ఆటోడ్రైవర్ షేక్ బాబు, దానియేలు

కారులోనే మృతిచెందిన రాయ వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు

అన్నదమ్ములిద్దరూ మృతి.. శోకసంద్రంలో తల్లిదండ్రులు..

అభినయ్, రత్నతేజ (ఫైల్)

త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామానికి చెందిన ఎనిబెర చిన్న గురవయ్య, ఉమా దంపతులకు ఇద్దరు కుమారులు అభినయ్, రత్నతేజ . ప్రతి ఏడాదీ ఈ కుటుంబం క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా మరో రెండు రోజుల్లో జరుపుకోనున్న క్రిస్మస్ వేడుకలకు కొత్త దుస్తులు కొనుగోలు కోసం ఆటోలో దూపాడు నుంచి మార్కాపురానికి అన్నదమ్ములిద్దరూ బయలుదేరారు. కారు ఆటోను ఢీకొట్టిన ప్రమాదంలో పెద్ద కుమారుడు అభినయ్ అక్కడికక్కడే చనిపోగా.. తీవ్రగాయాలపాలైన రత్నతేజను ఒంగోలులోని హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రత్నతేజ మృతిచెందారు. కుమారులిద్దరూ మృతిచెందడంతో తల్లిదండ్రులు ఉమా, చిన్నగురవయ్యలు బోరున విలపిస్తున్నారు. వారిని ఓదార్చటం ఎవరి తరమూ కాలేదు.

మార్టూరులో రాస్తారోకో

రోడ్డెక్కిన అంగన్‌వాడీలు

- ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పలు చోట్ల రాస్తారోకో
- మార్టూరులో నిలిచిన మంత్రి అప్పలరాజు కాన్వాయ్
- కంభం, దోర్నాలలో పోలీసుల వాగ్వాదం
- 11వ రోజుకు చేరిన సమ్మె..

ఒంగోలులో రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల

అంగన్‌వాడీల ఉద్యమం ఉధృతమవుతోంది. శుక్రవారం ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో అంగన్‌వాడీలు రోడ్డెక్కారు. సమ్మె శుక్రవారం నాటికి 11వరోజుకు చేరింది. రాస్తారోకో కారణంగా వాహన రాకపోకలు నిలిచి పోయాయి. పలు చోట్ల పోలీసులు అంగన్‌వాడీలను అడ్డుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. మార్టూరులో రాస్తారోకో కారణంగా మంత్రి అప్పలరాజు కాన్వాయ్ నిలిచిపోవడంతో ఎస్కార్ట్ పోలీసులు అంగన్‌వాడీలతో వాగ్వా దానికి దిగారు. దోర్నాలలో అంగన్‌వాడీలకు, పోలీసులకు వాగ్వాదం జరిగింది. కంభంలో మానవహారాన్ని పోలీసులు అడ్డుకోగా పోలీసులకు, అంగన్‌వాడీలకు మధ్య తోపులాట జరిగింది.

అంగన్‌వాడీలతో పోలీసుల వాగ్వాదం

బాపట్లలో అంగన్‌వాడీలు స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేశారు. గుంటూరు, విజయవాడ, చీరాల, రేపల్లె ప్రాంతాలకు వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. రాస్తారోకోతో జిబిసి రోడ్డుపై గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులుకు, అంగన్‌వాడీలకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సమ్మెకు సంఘీభావం ప్రకటించిన సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ 11రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతోనే రాస్తారోకోకు దిగాల్సి వచ్చిందని అన్నారు. రోడ్లపైనే క్రిస్మస్, నూతన సంవత్సర పండుగలు జరుపుకుంటామని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ ▶ 2లో

ఒంగోలులో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్, వామపక్ష నాయకులు

పార్లమెంట్‌పై దాడిని కనిపెట్టలేని ప్రధాని..

దేశ ప్రజలను ఏం రక్షిస్తాడు.?

146 మంది ఎంపీల సస్పెన్షన్ హేయం 8లో ▲

బాపట్లలో చెవిలో పూలతో నిరసన తెలుపుతున్న 'సమగ్ర' ఉద్యోగులు

ప్రభుత్వం స్పందించే వరకు పోరు 8లో ▲

రోడ్డెక్కిన అంగన్‌వాడీలు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గ అధ్యక్షులు శైలశ్రీ, వసంత, సీతామహాలక్ష్మి, హేమమాలిని, శ్రీలత, గీత పాల్గొన్నారు.

నిలిచిన మంత్రి అప్పలరాజు కాన్వాయ్..

మార్టూరు రూరల్: మార్టూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శిబిరానికి అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో వచ్చి నిరసనలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై అంగన్‌వాడీలు రాస్తారోకో చేపట్టడంతో పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్‌లో శ్రీకాకుళం నుండి తిరుపతి వెళుతున్న మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కాన్వాయ్ చిక్కుకుపోయింది. దీంతో మంత్రి కాన్వాయ్‌కి చెందిన పోలీసులు వెంటనే రాస్తారోకో నిలిపివేయాలని అంగన్‌వాడీలను హెచ్చరించారు. రాస్తారోకో కొనసాగుతుందని రైతుసంఘం నాయకులు ఎనికపాటి రాంబాబు స్పష్టంగా చెప్పడంతో పోలీసులు వెనక్కి తగ్గారు. మంత్రి కనీసం కారు కూడా దిగకపోవడం గమనార్హం.

రిటర్న్ గిఫ్ట్ తప్పదు

ఒంగోలు కలెక్టరేట్: అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే వారు ప్రభుత్వానికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు హెచ్చరించారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె 11వ రోజుకి చేరుకుంది. సమ్మెలో భాగంగా, ఒంగోలు డిపో సాగర్ సెంటర్ వద్ద రాస్తారో కార్యక్రమం జరిగింది. తొలుత సిఐటియు జిల్లా కార్యాలయం, కొత్త కూరగాయలు మార్కెట్ మీదుగా ఆర్టీసి డిపో వద్ద ఉన్న సాగర్ లాడ్జి సెంటర్ వరకు ర్యాలీ సాగింది. అనంతరం జరిగిన కార్యక్రమానికి యూనియన్ జిల్లా నాయకులు కె.ప్రశాంతి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి తంగిరాల మహేష్, సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు యూనియన్ నాయకులు కెవి సుబ్బమ్మ, హేమీమా, సిహెచ్ జ్యోతి, కె.శ్రీదేవి, శేషమ్మ, పద్మ, సంధ్యారాణి, కె జయశ్రీ, నిర్మల, షేక్ మౌలాలి పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో ఆరోగ్య సేవలు

అడుగు ముందుకు పడని అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణ పనులు

ప్రజాశక్తి-కనిగిరి: ప్రజారోగ్యం మా లక్ష్యం.. పేదలందరికీ ఉచిత వైద్యం అని నాయకులు సూక్తులు పలకడమే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు. కనిగిరి మున్సిపాలిటీలో నిర్మించ తలపెట్టిన అర్బన్ హెల్త్ సెంటర్స్ నిర్మాణ పనులకు భూమి పూజ జరిగి మూడేళ్లు అవుతున్నా ఇంతవరకు అడుగులు ముందుకు పడకపోవడం పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది. ఒక్కొక్క అర్బన్ హెల్త్ సెంటర్‌ను రూ.80 లక్షలతో నిర్మించేందుకు ఆర్భాటంగా 2021వ సంవత్సరం జూలై 9న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ భూమి పూజ నిర్వహించారు. ఒకటి గార్లపేట రోడ్డులోని ఒకటో సచివాలయం పక్కన, మరొకటి గార్లపేట రోడ్డులోని పాత పార్కు వద్ద నిర్మించాలని అనుకున్నారు. గార్ల పేట రోడ్డులోని పాత పార్కు వద్ద గుంటలు తీసి వదిలివేశారు తరువాత అక్కడ నుంచి కాశిరెడ్డి కాలనీలో నిర్మించేలా ఆ కేంద్రాన్ని మార్చారు. గార్లపేట రోడ్డులోని సచివాలయం పక్కన నిర్మించ తలపెట్టిన అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం పనులు కాంట్రాక్టర్ ఆపివేయడంతో ఎమ్మెల్యే సూచన మేరకు అవార్డు కౌన్సిలర్ నిర్మాణ బాధ్యతలను తీసుకున్నట్లు సమాచారం. అధినాయకుని ఆదేశాల మేరకు బాధ్యత తీసుకున్న అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు మాత్రం వేగం పుంజుకోలేదు.

అద్దె భవనాల్లో ఆరోగ్య సేవలు

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో నిర్మించ తలపెట్టిన అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణాలు ముందుకు సాగక నిలిచిపోవడంతో అనుకున్న లక్ష్యం నీరుగారిపోయింది. అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణాలు పూర్తి కాకముందే వైద్యులను, ఆరోగ్య సిబ్బందిని నియమించి అద్దె భవనాలలో సేవలు అందించేలా అధికారులు, పాలకులు హడావుడి చేసి చేతులు దులుపుకున్నారు. పట్టణంలోని సాయిబాబా థియేటర్ సమీపంలో ఒక కేంద్రాన్ని, వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో మరో కేంద్రాన్ని అద్దె భవనాలలో ఏర్పాటు చేశారు. సుమారు ఏడాదికి పైగా అద్దె భవనాల్లోనే అరకొర వసతుల మధ్య వైద్య సేవలను సిబ్బంది అందిస్తున్నారు.

పొలంలో ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి తదితరులు

ఈ-పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-పొదిలి

రైతులు సాగుచేసిన పైర్లను తప్పనిసరిగా ఈ-పంటగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కంభాలపాడు రైతు భరోసా కేంద్రం పరిధిలోని గ్రామపొలాల్లో రైతులు సాగుచేసిన పంటల ఈ సాగు నమోదును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 2023-24 సీజనుకు గాను ప్రధానంగా పొగాకు, బొబ్బర్లు, వరి, మిర్చి పంటలను సాగు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ-పంట నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ పంట నమోదు అత్యంత పారదర్శకంగా ప్రతి రైతు పొలంలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆయన గ్రామ సర్వే నెంబర్ ఆధారంగా గుర్తించే విధానాన్ని రెవెన్యూ అధికారి, సర్వే అధికారి భాగస్వామ్యంపై చర్చించారు. ఈ నెలాఖరుకు పంట నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

కంది పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

కంది పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయాధికారి ఎస్‌కె జైనులాబ్దిన్ సూచించారు. శుక్రవారం మండలంలోని మాదాలవారిపాలెం గ్రామంలో పొలం బడి కార్యక్రమంలో మాట్లాడుతూ కందిపంటలో రైతులు చేయవలసిన సస్యరక్షణ చర్యలను వివరించారు.

In the Court of the III Addl. District Judge : Nellore

A.S.No. 16 / 2022

1. **Pachipulusu Nageswara Rao**
2. **Pachipulusu Mahalaksmamma**

- Appellants

Vs

Pachipulusu Rosaiah and 8 others - Respondents

Notice

To,
R7. Ganta Anjali Devi, W/o **Seshaiah Naidu,** residing at Kalachanakota, Maddipadu Mandal, Prakasam District.
R8. Ganta Sunil, S/o **Seshaiah Naidu,** residing at Kalachanakota, Maddipadu Mandal, Prakasam District.
R9. Ganta Aslesha, D/o **Seshaiah Naidu,** W/o **Prasanth,** residing at Kalachanakota, Maddipadu Mandal, Prakasam District.

పై నెంబరున అప్పిలెంట్స్ తే04-10-2012 దిన కావలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు ఓ.ఎస్.నెం.13/2007 అను దావాలో ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో మీపై అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలులో మీకు నోటీసు నిమిత్తం **తే03-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.ఎస్.నటరాజన్
పి.ఝాన్సీ
అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE
A.R.C. NO 69/2023

CCKR. Chits &Finance (P) LTD
Ongole (వాది తరపున Asst Manager,
Y.Ramana Reddy) ..... వాది.

వర్సెస్

Pothuganti khasim Bude & 3 Others
.... ప్రతివాదులు

దావా సమన్లు

To
Opp : 1
Pothuganti khasim Bude,
S/o Pakeer Saheb, Garataiah Colony,
Addanki (Po&Md), Bapatla District

పై నంబరు దావా యందు నీకు Chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 05-01-2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియ జేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 05-01-2024

Order by
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
E.P.NO.7/2011
O.S.NO.12/2000

పులి వెంకట కృష్ణారెడ్డి, వయస్సు 53 సంవత్సరాలు
తండ్రి చిన సుబ్బారెడ్డి హిందూ, వ్యవసాయం,
ఆర్/ఓ బొద్దికూరపాడు గ్రామం,
తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా.
...డిక్రి హెూల్డర్/వాది

Vs.,

షేక్ అస్సాన్ వలి, వయస్సు 63 సంవత్సరాలు.
తండ్రి బాబుల్ సాహెబ్, ముస్లిం,
ఆర్/ఓ నాగంబొట్లపాలెం గ్రామం,
తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా.
....జడ్జిమెంట్ డెటార్/ ప్రతివాది

వేలం ప్రకటన

పైనెంబర్ అమలు దరఖాస్తులో తేది : 08-01-2023న దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని శ్రీ కోర్టు వారు ఉదయం గం.10.30ని.ల నుండి వేలం చేయదురు. కాబట్టి ఆసక్తి కలిగిన పాట దారులు శ్రీ కోర్టు వారు నిర్ణయించే షరతుల మేరకు పాటలో పాల్గొనవచ్చును. కావున ఇందు మూలముగా యావన్మందికి తెలియచేయడమైనది.

SCHEDULE

District: Prakasam- Sub District: Darsi- Mandal: Thallur- Village: Nagambotlapalem-Patta No.918-Survey No.386- Extent Ac.3.77 cents-Bounded by
East : Koniki Ramaiah's land,
South : The land of Koniki Ramaiah,
West : kaluvakatta,
North : The land of Bojja Chennaiah.
Out of it an undivided 1/4 th Share belonged to the JDR/Defendant.
DHR Value: Rs.30,000/-
Amin Value : Rs.15,00,000/-
Market Value Rs: 12,44,100/-
వేలం తేది : 08.01.2024
Further hearing Date :22.01.2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మానం రామాంజనేయులు
వాది తరుపు న్యాయవాది,దర్శి,
సెల్.9032270354

టెండరు ప్రకటన

ఏల్చూరు గ్రామ పంచాయతీ కార్యాలయము,
సంతమాగులూరు మండలం,బాపట్ల జిల్లా.

ఆర్. సి. నెం. 3/2023 **తేదీ: 21.12.2023**

బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామ పంచాయతీకి 2023-24 సంవత్సరము నకు అవసరమైన ఈ దిగువ తెల్పిన ప్రజారోగ్య సామానులు మరియు ఎలక్ట్రికల్ విడి సామానులు సరఫరా చేయుటకి సీలు వేసిన టెండర్లను తేది 28-12-2023 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ దిగువ సంతకం దారుని వద్ద కానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గాని ఏల్చూరు గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద స్వీకరించబడును.సదరు సీలు వేసిన టెండర్లను అదేరోజు అదే ప్రదేశంలో మధ్యాహ్నం 1.00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.టెండరు ధరావతు చెల్లించని మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. ఏ కారణం చూపకుండా టెండర్లు వాయిదా వేయుట లేదా రద్దు పరచుట కు పంచాయతి కార్యదర్శికి పూర్తి అధికారం కలదు .మిగిలిన వివరములను ఆఫీస్ పని వేళలో తెలుసుకొనవచ్చును

వరుససంఖ్య	టెండరు వివరము	కాల పరిమితి	ధరావత్తు
1	గ్రామ పంచాయతికి అవసరమైన ప్రజారోగ్య సామాను సరఫరా చేయుట	2023-2024	రూ .2000.00
2	గ్రామ పంచాయతి కి అవసరమైన ఎలక్ట్రికల్ (విద్యుత్ దీపములు)విడి సామానులు సరఫరా చేయుట	2023-2024	రూ .2000.00

షరతులు :

1)పంచాయితీ నిధుల సౌలభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును. డబ్బు చెల్లింపులలో జరుపు జాప్యమునకు పంచాయితీ ఎటువంటి వడ్డీ చెల్లించదు. ఎట్టి డిమాండ్ చేయరాదు.
2) ఎట్టి కారణములు చూపకయే టెండర్ వాయిదా వేయుటకు గాని లేదా రద్దు పరచుటకు గాని పంచాయితీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.
3) మీ యొక్క టెండర్ షెడ్యూల్ తో పాటు GSTIN తప్పనిసరిగా దాఖలు చేయవలెను. లేని యెడల మీ టెండర్ పరిశీలించబడదు.
4) అసంపూర్తిగా ఉన్న టెండర్ షెడ్యూల్ తిరస్కరించబడును.

ఇట్లు
ఎ.నరేష్ కుమార్, గ్రామ పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతీ ఏల్చూరు.
సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా

పాస్‌పోర్ట్ పోయినది

షేక్‌బషీరా భర్త అక్బర్‌సాహెబ్ పామూరు, ప్రకాశంజిల్లా అను నేను S1469596 నెంబర్ గల పాస్ పోర్ట్ 14-11-2023 తేదీన పామూరు నుండి ఒంగోలు బస్‌లో వెళ్తుండగా పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరని కోరుతున్నాను.

నా చిరునామా
షేక్ బషీరా, భర్త అక్బర్ సాహెబ్
డోర్ నెం,6-230, ఇరువురూ రోడ్
పామూరు,ప్రకాశం జిల్లా
పిన్ నెం.523108, ఆంధ్ర ప్రదేశ్
మొబైల్ నెంబర్ 6304597063.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

బాపట్ల జిల్లా, మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన వంకాయల వెంకటేశ్వర్లు తండ్రి వీరేశ్వరరావు తాలూకు డాక్యుమెంట్లు పోయినవి. డాక్యుమెంట్ నెంబర్ 1276/1963. బాపట్లజిల్లా అద్దంకి గ్రామానికి చెందిన ఉండవల్లి సుబ్బారావు వగైరాల వల్ల కొనుగోలు చేసిన ఆస్తి అద్దంకి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో12-08-1963న రిజిస్ట్రేషన్ జరిగినది. వలపర్ల నుండి మార్టూరునకు ఆటోలో వస్తుండగా డాక్యుమెంట్స్ కలిగిన బ్యాగు పోయినది. ఎవరికైనా దొరికినచో క్రింది అడ్రస్‌కు తెలియ జేయగలరు.

ఇట్లు
వంకాయల వెంకటేశ్వర్లు
తండ్రి వీరేశ్వర రావు
వలపర్ల గ్రామము,
మార్టూరు (మం)బాపట్ల జిల్లా
సెల్ : 99489 56332.

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE
A.R.C. NO 67/2023

CCKR. Chits &Finance (P) LTD
Ongole (వాది తరపున Asst Manager,
Y Ramana Reddy) ..... వాది.

వర్సెస్

Merugu Nageswara Rao & 2 Others
.... ప్రతివాదులు

దావా సమన్లు

To
Opp : 2
Rayala Ramana
W/O Merugu Nageswara Rao,
Staff Nurse govt general hospital RIMS,
Ongole, Prakasam District

పై నంబరు దావా యందు నీకు Chit Registrarగారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 05-01-2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియ జేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 05-01-2024

Order by
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

ట్యాబులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ట్యాబులు పంపిణీ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అమలులో ఉందని ఎంపీపీ కందుల వెంకటయ్య, కొర్లకుంట రఘు అన్నారు. పుల్లలచెరువులోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం డిజిటల్ ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు.మండల నాయకులు వేముల వెంకటేశ్వర్లు, ఖాసీంవలి, స్కూల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె నుండి తుమ్మల గ్రామం మీదుగా లంకెవానిదిబ్బకు వెళుతున్న ఆర్టీసీ బస్సుకు పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు పెద్ద శబ్దంతో ఎదర చక్రం ఊడిపోయింది. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును కంట్రోల్ చేశారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని కమల కాన్సెప్ట్ హైస్కూల్‌లో ప్రపంచ గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను, 11వ జాతీయ గణిత దినోత్సవ వేడుకలను కమలా విద్యా సంస్థల కరెస్పాండంట్ పెనుగొండ పవన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ప్రపంచ గణితానికి చేసిన సేవలను, రామానుజన్ గారి వ్యక్తిత్వం, గణితము పట్ల వారికి ఉన్న అభిరుచిని కొనియాడారు. విద్యార్థులకు గణితం పట్ల అవగాహన కల్పించారు. పాఠశాల హెడ్ మాస్టర్ ఎంపీ. పుల్లయ్య మాట్లాడుతూ రామానుజన్ మాథెమేటిక్ చరిత్రలోనే ఎన్నో కొత్త థీరీలను ఈక్వేషన్స్‌ను కనుగొన్నారని తెలిపారు. రామానుజన్ తన జీవితంలో సుమారు 3600 థీయరీలను కనుగొన్నట్లు చెప్పారు. పాఠశాల ఇంచార్జి పి మాధవిలత మాట్లాడుతూ రామానుజన్ 32 ఏళ్ల వయస్సులో ప్రపంచ వ్యాప్త గుర్తింపు, కీర్తిని గడించారని పేర్కొన్నారు. తమిళనాడు ప్రభుతవ్యం డిసెంబర్ 22ను రామానుజన్ జన్మదినాన్ని ఐటి డేగా ప్రకటించిందని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులకి గణిత టాలెంట్ టెస్ట్, సాంస్కృతిక కారక్రమాలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. కారక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

'బాబు ష్యూరిటీ..భవిష్యత్‌కు గ్యారెంటీ'

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు పేర్నమిట్ట పరిధిలోని 39వ డివిజన్‌లో శుక్రవారం 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మలగా వెంకటరావు, అన్నాబత్తిన కష్ణ, కల్లూరి వెంకటేశ్వర్లు, ఎస్కే అబ్దుల్లా, శ్రీనివాసాచారి, మద్దిశెట్టి శేషగిరి, బాలాజీ పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి

ప్రజాశక్తి-తాళ్లూరు

గణిత మేధావి రామానుజన్ కనిపెట్టిన గణితం నేర్చుకుంటే ఎంతో సులభమని తాళ్లూరు ఏబీసీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గణిత మేధావి రామానుజన్ జయంతి వేడుకలు ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. బొద్దికూరపాడు పాఠశాలలో హెడ్‌మాస్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

దర్శి: గణిత మేధావి రామానుజన్ నేటి విద్యార్థులకు ఆదర్శమని చందలూరు పీఈటీ సోము అంజిరెడ్డి అన్నారు. చందలూరులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. తూర్పు వీరాయపాలెం పాఠశాలలో కూడా అట్లూరి రామారావు అధ్యక్షతన రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సిఎస్‌పురం: కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో, స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం తిరుపతయ్య, కేజీబీవీ ప్రత్యేక అధికారి రేష్మ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: స్థానిక వికాస్ హైస్కూల్లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతపల్లి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, గుమ్మా రాజయ్య, షేక్. బాజీ, యోహాన్, రెహమాన్, మురళి, రాజ స్టీఫెన్, కేశవులు, నీలిమ, చిన్నమ్మి, మెరిల్లా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దర్శిలో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో..

యర్రగొండపాలెం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చిరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో పి ఆంజనేయులు, సీనియర్ ఉపాధ్యాయులు నాగ రాణి, శేషారావు, పోలమ్మ, నందగోపాల్ పాల్గొన్నారు.

ముగిసిన ఆటల పోటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విజేతలను అభినందిస్తున్న దృశ్యం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఈ నెల 20వ తేది నుంచి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలో నిర్వహించిన క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. కాగా వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి దోర్నాల, రెండో బహుమతి స్టువర్టుపురం, మూడో బహుమతి యర్రగొండపాలెం, కబడీ పోటీల్లో మొదటి బహుమతి ఇందుకూరుపేట, రెండో బహుమతి సర్వేపల్లి, మూడో బహుమతి గిద్దలూరు, ఖోఖో పోటీల్లో మొదటి బహుమతి కారంపూడి, మూడో బహుమతి మొదటి బహుమతి నాగార్జున సాగర్, హ్యాండ్‌బాల్ పోటీల్లో మొదటి బహుమతి నాగార్జున సాగర్, రెండవ బహుమతు కనిగిరి, మూడో బహుమతి అద్దంకి, ఆర్చరి పోటీల్లో మొదటి బహుమతి బయన్న యర్రగొండపాలెం, రెండవ బహుమతి ఆవులయ్య, యర్రగొండపాలెం, మూడో బహుమతి సుమంతు గొట్టిపల్లి, చెస్‌లో మొదటి బహుమతి సంతోష్ బిఆం ˉపాలెం, రెండో బహుమతి జి నాగార్జున గిద్దలూరు, మూడో బహుమతి అనిల్ పిడుగురాళ్ల, షటిల్ పోటీల్లో మొదటి బహుమతి నాగార్జున సాగర్, రెండో బహుమతి గిద్దలూరులు విజేతలు నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలు ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుస్ సలాంఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శమని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలో టిడిపి కార్యాలయంలో సెమి క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగికులు గూడూరి రవి కుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రైస్తవులు ఒక్కరే జరుపుకునే పండుగ కాదని ప్రపంచ మానవాళి కుల మత భేదం లేకుండా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ అన్నారు. అనంతరం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల నుండి ఎన్నో అవమానాలు పొగడ్తలు ఎన్నో ఆటుపోట్లను సమానంగా బేరీజు వేసుకుంటూ యేసుక్రీస్తు ముందు మోకరిల్లుతూ ఆయన ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నానన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో చంద్రబాబు, యర్రగొండపాలెంలో టిడిపి పార్టీ అత్యధిక మెజారిటీతో గెలవాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. 500 మంది పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నాగరాజు, పాస్టర్ జీవయ్య, అబ్రహం, ఎంఐ ప్రసాద్, వెంగయ్య, జెడ్డా రవి, చేదురి లక్ష్మయ్యతో పాటు టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, వలరాజు, మెట్టు శ్రీనివాసరెడ్డి, నాయకులు గొట్టం శ్రీనివాసరెడ్డి, శనగా నారాయణరెడ్డి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

'రెయిన్‌బో' స్కూల్‌లో..

యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక రెయిన్ బో హైస్కూల్లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్కూల్లోని విద్యార్థిని, విద్యార్థులు శాంతక్లాస్, ఏంజెల్స్ వేషాధారణలో అలంకరించి అలరించారు. సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్లాస్ టాపర్స్‌కు సర్టిఫికెట్స్ బహుకరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ దొంతా కిషోర్ గౌడ్, వైస్ చైర్మన్ దొంతా విజయకుమారి, ఏఓ చంద్రానాయక్, రవి పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-పిసిపల్లి

హెూలీ స్పిరిట్ మిని స్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు, వితంతువులకు, పాస్టర్ల సతీమణులకు దుస్తులు పంపిణీ చేశారు. చర్చి వ్యవస్థాపకులు కె.పురుషోత్తం సహకారంతో పిసిపల్లి చర్చి పాస్టర్ చెరుకూరి రాజేష్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ నిర్వహించారు. కార్యక్రమానికి తహశీల్దార్ కె.ప్రవీణ్, ఎస్ఐ జి.కోటయ్యలు ముఖ్యఅతిథులుగా మాట్లాడారు. కార్యక్రమంలో గుంటగాని మరియమ్మ, చెరుకూరి మేరీ, సిహెచ్.అజీస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఉజ్వల'తో మహిళలకు ప్రయోజనం

ప్రజాశక్తి-దర్శి

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉజ్వల గ్యాస్‌తో మహిళలకు ఎంతో ప్రయోజనం అని ఎంఇఒ కాకర్ల రఘురామయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పువెంకటాపురం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా సర్పంచ్ ఆరేటి శ్రీలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ షకీర్ భాషా, ఏపీఓ, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదును తనిఖీ చేస్తున్న అధికారులు

ఈ-పంట నమోదు తనిఖీ

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలోని గోకులం గ్రామంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు ఇ-పంట నమోదు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రబీ సీజన్‌లో సాగు చేసిన మినుము, శనగ, వరి, పొగాకు, అలసంద పంటల రైతులు వెంటనే తమ రైతు భరోసా కేంద్రం పరిధిలోని విఎఎలను సంప్రదించి కావలసిన పత్రాలను అందజేసి ఈ-క్రాప్ చేయించుకోవాలన్నారు. ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులు మాత్రము పంట నష్టపరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాలలో రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచుతామని, నాణ్యమైన ఎరువులు సరఫరా చేస్తామన్నారు. పెండింగ్ లిస్టులను రైతు భరోసా కేంద్రాలలో ఉంచుతామన్నారు. వెంటనే ఆయా రైతులు ఇకెవైసి, ఈ-క్రాప్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ ఎన్.రంగక్రిష్ణ, విఎఎ, నజీరుద్దీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఎస్సీపాలెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గంజివారిపల్లి గ్రామంలోని ఎస్సీపాలెంలో దళితులకు శుద్ధజలం అందించేందుకు అటవీ శాఖాధికారులు రూ.మూడు లక్షల వ్యయంతో వెయ్యి లీటర్ల సామార్థ్యం కలిగిన వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ మంచి నీళ్లలో ఫ్లోరిన్ విపరీతంగా ఉండి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో సమస్యను అటవీ శాఖాధికారులకు తెలియజేయగా వారు ముందుకొచ్చి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో జార్జి, దావీదు, బాబు, సామేలు, గాలెయ్యా, ఇర్మియ, సరోజ్‌బాబు, నాని, చందు, సుధాకర్, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకోతో స్తంభించిన ట్రాఫిక్

◆ మార్టూరు జాతీయ రహదారిపై నిలిచిన మంత్రి అప్పలరాజు కాన్వాయ్ ◆ ర్యాలీలు, రాస్తారోకోలతో నినదించిన అంగన్‌వాడీలు

చెరుకుపల్లిలో ఒంటి కాలుపై అంగన్‌వాడీల నిరసన

కారంచేడులో రాస్తారోకోను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీల రాస్తారోకోతో జిబిసి రోడ్డుపై గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. 11వ రోజుకు అంగన్వాడీల సమ్మెలో భాగంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేశారు. గుంటూరు, విజయవాడ, చీరాల, రేపల్లె ప్రాంతాలకు వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. రాస్తారోకో విరమించాలని సీఐ శ్రీనివాసులు అంగన్‌వాడీలకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సమ్మెకు సంఘీభావం ప్రకటించిన సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ రాస్తారోకో వద్ద మాట్లాడుతూ 11రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో రాస్తారోకోకు దిగాల్సి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం మంత్రులతో రివర్స్ ప్రకటనలు చేయిస్తూ రివర్స్‌లో ఖ్యాతిగడిస్తోందని అన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. రోడ్లపైనే క్రిస్మస్, నూతన సంవత్సర పండుగలు జరుపుకుంటామని అన్నారు. ఎన్నికల వరకు సమ్మె కొనసాగితే ప్రభుత్వానికే నష్టమని హెచ్చరించారు. అంగన్వాడీ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షురాలు శైలశ్రీ మాట్లాడుతూ ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో వసంత, సీతామహాలక్ష్మి, హేమమాలిని, శ్రీలత, గీత పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

బల్లికురవ రూరల్ : అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమ్మెకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సంఘీభావం తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మె శిభిరం వద్దకు వెళ్లి అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. అక్క, చెల్లెమ్మలు అంటూ నమ్మించి జగన్ అంగన్‌వాడీలను మోసం చేశాడని ఆరోపించారు. తెలంగాణ కన్నా అదనంగా జీతాలు చెల్లిస్తానని చెప్పిన మాటలు నిజం కాదా అని ప్రశ్నించారు? టిడిపి ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కేంద్రాలు మనోవికాస కేంద్రాలుగా విరాజిల్లాయని అన్నారు. వాటిని వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు.

పర్చూరు : అంగన్‌వాడిల నిరవధిక సమ్మె సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. 11వ రోజుకు సమ్మె సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య సంఘీభావం తెలిపారు. కేంద్ర స్థాయిలోనే ఐసిడిఎస్ ప్రాజెక్టులను ప్రైవేటు పరం చేయాలనే ఆలోచన ఉన్నట్లు వివరించారు. తమ న్యాయమైన కోరికలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం నుండి స్థానిక బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, బి చినదాసు, ఎం డేవిడ్, కె శ్రీనివాసరావు, ఐ వెంకటలక్ష్మి, టి రాణి, టి జోస్నా, పి శ్యామలదేవి, పి విజయలక్ష్మి పాల్గొన్నారు.

పంగులూరు : న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి ప్రదర్శనగా బస్టాండ్ సెంటర్ కు చేరుకొని రాస్తారోకో చేశారు. సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు రాయిని వినోద్ బాబు మాట్లాడారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్స్‌పై చేస్తున్న పోరాటానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు.

రేపల్లె : సీఐటీయు ఆధ్వర్యంలో తాలూకా వద్ద నుంచి బస్టాండ్ సెంటర్ వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి అక్కడ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రభుత్వం తప్పుడు ప్రచారాలను ప్రజల్లోకి తీసుకు వెళుతుందని అన్నారు. అంగన్‌వాడీల వేతనాలు పెంచడానికి బడ్జెట్ లేదనే ప్రభుత్వం రిషికొండలో ముఖ్యమంత్రి గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం వందల కోట్లు ఎక్కడి నుండి తెచ్చి ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, ప్రాజెక్ట్ కార్యదర్శి కె వాణి, నాయకులు ఎన్ కృష్ణకుమారి, జ్యోతి, నిర్మలజ్యోతి, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, సునీత, రజిని, వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు వై కిషోర్, వి మావో, కె ఆశీర్వాదం, డి బాబురావు పాల్గొన్నారు.

అమర్తలూరులో రోడ్డుపై బైఠాయించిన అంగన్‌వాడీలు

అమృతలూరు : అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా బస్టాండు సెంటర్లో రస్తా రోకో చేశారు. సీఐటీయు నాయకులు బి ఆగస్టీన్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు గత 11రోజులుగా శాంతి యుతంగా నిరసన తెలియ జేస్తున్నారని అన్నారు. పరిష్కరారం అయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈసందర్భంగా రైటర్డ్ ఉధ్యాయరాలు కొత్తపల్లి శాంతకు మారి సమ్మెకు సంఘీభావంగా రు.5వేల నగదు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రత్నకుమారికి అందజేశారు. కార్యక్రమంలో సుజాత, సరళ, లక్ష్మి పాల్గొన్నారు.

కొల్లూరు : అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరింది. నాలుగు రోడ్ల సెంటర్లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కొద్దిసేపటికి పోలీసులు జోక్యం చేసుకున్నారు. రాస్తారోకో విరమించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో విరమించేది లేదని భీష్మించుకుని రోడ్డుపై కూర్చున్నారు. పోలీసులు వెనిదిరిగి వెళ్ళిపోయారు. నిరసన కార్యక్రమానికి టిడిపి మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ, జనసేన మండల కన్వీనర్ చలమయ్య, సిపిఎం నాయకులు బొనిగల సుబ్బారావు, మాజీ ఎంపీపీ కృపానందం సంఘీబావం తెలిపారు.

భట్టిప్రోలు : అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మెకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు మద్దతు ప్రకటించి అంగన్‌వాడీలతోపాటు రోడ్డుపై బైఠాయించారు. తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మె శిబిరం నుండి ర్యాలీగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం దుకాణాల వద్ద భిక్షాటన చేశారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు జొన్నాదుల రమేష్, వెంకటేశ్వరరావు, తాత రామలింగేశ్వరరావు, పంచుమర్తి చిన్న, కూరపాటి రఘురామయ్య, ఎడ్ల జయశీలరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు (చుండూరు) : అంగన్వాడీల సమ్మె సందర్భంగా చండూరులో మానవహారం నిర్వహించి రాస్తారోకో చేశారు. దీంతో వివిధ గ్రామాలకు వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. సిఐటియు ఆధ్వర్యంలో జరిగే నిరవధిక సమ్మెను ఉద్దేశించి నాయకులు బి అగస్టీన్ మాట్లాడారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె వివిధ రూపాల్లో కొనసాగుతుందని తెలిపారు.

కారంచేడు : అంగన్వాడి కార్యకర్తల ఆందోళనలో భాగంగా స్థానిక కాలువ సెంటర్లో చీరాల - పచూరు రహదారిపై శుక్రవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పి కొండయ్య మాట్లాడారు. రాస్తారోకో వద్దకు చేరుకున్న పోలీసులు కార్యకర్తలను బలవంతంగా రోడ్డు మీద నుంచి పక్కకు పంపించారు. అనంతరం అక్కడే రోడ్డుపై ధర్నా కొనసాగించారు. పోలీసులు నిర్బంధం విధించడాన్ని తీవ్రంగా ఖండించారు. సమ్మె పరిష్కారం అయ్యేవరకు సెంటర్లు తెరిచేది లేదని హెచ్చరించారు. తాళాలు తమ చేత్తో ఇవ్వమని, పగలగొడితే పోలీస్ కేసులు పెడతామని ప్రాజెక్టు కార్యదర్శి అనిత చెప్పారు.

మేదరమెట్ల : గత 11రోజుల నుండి అంగన్వాడి కార్యకర్తలు సమ్మె చేస్తున్నారు. ప్రధాన కూడిలో శుక్రవారం రాస్తారాకో చేశారు. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలను దగా చేసిందని అన్నారు. వైసిపి మేనిఫెస్టోలోని అంశాలను కూడా అమలుపర్చకుండా నామ మంత్రంగా చర్చిలు జరుపుతూ ఒప్పుకోవటం లేదని అన్నారు. డిమాండ్లు ఒప్పుకునేంతవరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు.

చెరుకుపల్లి : అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా నిరంకుశంగా బెదిరింపు ధోరణితో దీక్షలు ఆపాలని చూస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మనిలాల్ అన్నారు. అంగన్‌వాడీలు 11వ రోజు ఒంటి కాలుపై నిలబడి శుక్రవారం నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని అన్నారు.

చీరాలలో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

చీరాల : అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల తాళాలను సచివాలయ సిబ్బందితో పగలగొట్టడం చట్ట విరుద్ధమైన చర్యని సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెనుద్దేశించి ఆయన మాట్లాడారు. తహశీల్దారు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ, రాస్తారోకో చేశారు. మహిళా సాధికారత చేతల్లో చూపించాలని కోరారు. సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, ఎన్ బాబురావు, అంగన్‌వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి పి రేఖఎలిజిబెత్, పి ప్రమీల, జి సుజీవన, ఎ బ్యూల, జ్యోతి, సులోచన, శిరీష, అనూష పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : అంగన్వాడీ కార్యకర్తలు 11రోజులుగా నిరసన సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రధాన రహదారిలో రాస్తారోకో చేశారు. చర్చలు జరిపి డిమాండ్స్ పరిష్కరించాలని నినాదాలు చేశారు. సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, ప్రాజెక్టు లీడర్లు బి సరళ, దేవమనణి, శ్రీదేవి, లక్ష్మి, బి తులసి, నాగూర్, అమ్మ పద్మరాగం, రమాదేవి, పద్మ, దేవమ్మ, కె పద్మావతి, లక్ష్మి, కోటేశ్వరి, టి చిరంజీవులు, అనురాధ, జ్యోతి, కుమారి పాల్గొన్నారు.

బట్టిప్రోలులో అంగన్‌వాడీలకు బీసీ సంఘాల మద్దతు

పర్చూరులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

తహశీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న విఆర్‌ఎలు

విఆర్ఏల సమస్యలపై రాయబారం

ప్రజాశక్తి - నగరం

రాష్ట్రవ్యాప్తంగా విఆర్‌ఏల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మండల కేంద్రాల్లో తహశీల్దార్లకు రాయబారం చేస్తున్నట్లు సిఐటియు నాయకులు మండే ఆనంద్ పేర్కొన్నారు. గ్రామ సేవకుల సంఘం (సిఐటియు) పిలుపు మేరకు తహశీల్దారు ఎం ప్రమీలకు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. సిఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.10,500తో కుటుంబాలు గడవని పరిస్థితిని ఏర్పడిందని అన్నారు. డ్యూటీ సమయాలతో సంబంధం లేకుండా వీఆర్‌ఏలు అనేక విధులు రోజంతా చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీ ప్రకారం 104జీఒ ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని కోరారు. గతంలో ఇచ్చిన డిఏ రూ.300 తిరిగి పునరుద్ధరించాలని కోరారు. నామినీల పేరుతో చేస్తున్న వీఆర్‌ఏలకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో వినతి పత్రాలు అందజేసిన అనంతరం సమస్య పరిష్కారం కాకుంటే జనవరి 5తర్వాత సమ్మెలోకి వెళతామని అన్నారు. కార్యక్రమంలో విఆర్‌ఎలు పీటర్ పాల్, సురేష్, లవణ్య, కరీమునిసా పాల్గొన్నారు.

శేషయ్యకు నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

శేషయ్యకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని కిష్కిందపాలెంకు చెందిన మొవ్వ శేషయ్య (96) గురువారం అనారోగ్యంతో మరణించారు. కామ్రేడ్ శేషయ్య దీర్ఘకాలం సిపిఎం సభ్యునిగా పనిచేశారు. ఆయన చల్లపల్లి జమీందారు భూములు కోసం జరిగిన పోరాటంలో పాల్గొన్నారు. వ్యవసాయ కార్మికుల వేతనాల కోసం, పేదల రైతంగ సమస్యలపై పనిచేశారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె, మనవళ్ళు, మనవరాళ్లు ఉన్నారు. ఆయన మృత దేహానికి ఎర్రజెండా కప్పి సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు టి కృష్ణమోహన్, నాయకులు బోనిగల సుబ్బారావు, వేములపల్లి వెంకటరామయ్య, పంతగాని నాగమల్లేశ్వరరావు, మండవ రంగారావు, భట్టిప్రోలు కన్వీనర్ జి సుధాకర్, మురుగుడు సత్యనారాయణ, గోళ్ళ నాగరాజు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత రాజు

గ్రేస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం దళితవాడకు చెందిన మద్దాల శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతి సమాచారం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి సాలెంరాజ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. మృతునికి కుమార్తె, కుమారుడు ఉండగా వారికి ఫౌండేషన్ తరపున సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయంగా రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచి కర్ర జైశ్రీ కిషోర్, పాస్టర్లు కర్ర రూబేను, షాలో మాన్, పప్పుల ఆదాం, పెద పాములు, ఆంజనేయులు, నాగయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీల రాస్తారోకో

ప్రజాశక్తి- కనిగిరి

అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా చర్చి సెంటర్‌లో అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. తొలుత ప్రధాన వీధులలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి.కేశవరావు మాట్లాడుతూ ప్రభుత్వ తీరు ప్రజల హక్కులను కాలరాసేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుజాత, మనోరంజిత, సీత, రాజ్యలక్ష్మి, నారాయణమ్మ, అమల, అనిత, కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బి.శేషమ్మ, పి.క్రాంతి, కె.హేమలత, జ్యోతి, కమరున్నిసా, సుశీల, ఆషా, శ్రీలక్ష్మి, సిఐటియు నాయకులుటి.రాము, వి.మోజెస్ పాల్గొన్నారు.

కంభం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. తొలుత ఆర్ అండ్ బి బంగ్లా నుంచి కందులాపురం సెంటర్ మీదుగా తహశీల్దారు కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ అన్వర్‌బాషా, ఎఐటియుసి నాయకులు షేక్ ఇబ్రహీం కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

టంగుటూరులో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

వెలిగండ్ల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు రాస్తారోకో చేపట్టారు. సమ్మెకు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పెంట్యాల కల్పన మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జేసీ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఆ తర్వాత అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాయల మాలకొండయ్య, రాష్ట్ర మానవ హక్కుల కమిటీ సభ్యులు గౌస్‌బాషా, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మి,

మద్దిపాడులో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

మార్కాపురంలో మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

రఫియా, సోము వెంకటశ్రీలక్ష్మి, అనిశెట్టి నారాయణమ్మ, సలోమి, ఈశ్వరమ్మ, దమ్ము పద్మావతి, బిజ్జం విజయలక్ష్మి,

కనిగిరిలో మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

పెద్దక్క, తిరుపతమ్మ, అనురాధ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు మానవహారం చేపట్టారు. అంగన్‌వాడీల సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ మద్దిపాడు ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, నాయకులు బంకా సుబ్బారావు, పల్లాపల్లి ఆంజనేయులు, ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్‌వాడీలు రమ, వెంకటసుబ్బమ్మ, ఆదిలక్ష్మి, రజిని, శారద, మాధవి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : అంగన్‌వాడీలకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి కోరారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు వంటా వార్పు

పెద్దదోర్నాలలో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

నిర్వహించారు. అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు అంగన్‌వాడీలకు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం, పిఎఫ్, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అందించాలని తెలిపారు. పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, జెవివి నాయకులు సూర్య ప్రకాష్‌రెడ్డి, అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : సమ్మెలో భాగంగా

పోలీసులకు, అంగన్‌వాడీలకు మధ్య తోపులాట

కంభం: స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నుండి కందులాపురం సెంటర్ వరకు కంభం, అర్ధవీడు,అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల అంగన్వాడీ వర్కర్స్ ర్యాలీ నిర్వహించారు. కందులపురం సెంటర్లో మానవహారం నిర్వహిస్తున్న సమయంలో కంభం పట్టణ ఎస్ఐ పులి రాజేష్ తన సిబ్బందితో అడ్డుకున్నారు. దీంతో అంగన్‌వాడీలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగాయి.

అంగన్‌వాడీలు మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం. రఫీ, సిఐటియూ ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, అంగన్‌వాడీ నాయకులు నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సుభాషిణి, సిహెచ్.సునీత, అరుణ, కె.జయమ్మ, నాగరాజుకుమారి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు తహశీల్దారు కార్యాలయం ఎదుట అమరావతి, అనంపురం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ నాయకులు స్వర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి వరలక్ష్మి ,రత్నమ్మ, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, దేవమ్మ ,సోమలి బాయ్,మున్న, సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, బి.నరసింహులు ,డి.శ్రీనివాసులు,డి. థామస్ పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు

దర్శిలో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

స్థానిక కోర్టు కూడలి వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు పి. రుబెన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు గుమ్మా బాలనాగయ్య, దగ్గుపాటి సోమయ్య, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

దర్శి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు రాస్తారోకో చేపట్టారు. దీంతో వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాండవ రంగారావు, బోడపాటి హనుమంతరావు, సందు వెంకటేశ్వరరావు, ఉప్పు నారాయణ, గర్నెపూడి సామేలు, రంగనాయకులు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అచ్చమాంబ, చైతన్య భారతి, లక్ష్మీదేవి, సుబ్బమ్మ, నాగమణి, శాంతమ్మ, విశ్వవాణి, అంజమ్మ, పద్మావతి, అంజమ్మ, విశ్రాంతమ్మ పాల్గొన్నారు.

కొండపి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు స్థానిక టంగుటూరు రోడ్డులో కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్లలో జేసీకి వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

యర్రగొండపాలెంలో మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

గిద్దలూరులో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

విజేతలలో జెవివి నాయకులు

'చెకుముకి' విజేతలు వీరే..

మార్కాపురం రూరల్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాల పరీక్షలో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఆర్.భవ్యశ్రీ, బి.వర్షిత, ఏ.భార్గవి విజేతలుగా నిలిచారు. ప్రైవేటు పాఠశాల విభాగంలో అరవింద స్కూల్ టీం విద్యార్థులు దినేష్, నాగచైతన్య, కె.అలేఖ్య ప్రథమ స్థానంలో నిలిచారు. శ్రీ సాయి చైతన్య స్కూల్ టీం విద్యార్థులు సిహెచ్.లక్ష్మీ ప్రసన్న, డి.నాగశ్రీ, బి.వేదశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచారు. నారాయణ టెక్నో స్కూల్ టీం విద్యార్థులు బి.యశ్వంత్, డి.ఉదయ్, సయ్యద్ హాసిన్ తృతీయ స్థానంలో నిలించారు. శ్రీసాయి బాలాజీ హైస్కూల్ టీం విద్యార్థులు ఎస్‌కె.యాస్మిన్, వై.శ్రావణ్, వై.విశాల్ నాల్గవ స్థానంలో నిలించారు. వాసవీ విద్యానికేతన్ టీం విద్యార్థులు వి.మహేష్, జయశ్రీ, హర్ష ఐదో స్థానంలో నిలిచారు. కమల స్కూల్ టీం విద్యార్థులు బివి.నవీన, ఎస్‌కె.ఆఫ్రిన్, ఎం.శశికుమార్ ఆవర స్థానంలో నిలిచారు. రూరల్ విభాగంలో మిట్టమీదిపల్లి ఏపీ మోడల్ స్కూల్ టీం విద్యార్థులు షేక్.నజీర్ అహ్మద్, పి.దరహాస్, ఎం.శివకష్ణ ప్రథమ స్థానసంలో నిలిచారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో మరియు పట్టణ స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జనవరి 7న చీమకుర్తిలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. **అర్ధవీడు :** చెకుముకి సైన్స్ సంబరాలు విజేతలకు ప్రకటించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు మోక్షదర్. నరేష్ స్టాలిన్ జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైనట్లు జెవివి మండల అధ్యక్షుడు ఎం. తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.మల్లికార్జునరావు తెలిపారు.

కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

క్రీడలకు ప్రోత్సాహం : ముత్తుముల

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

టిడిపి అధికారంలోకి వస్తే గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తామని టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని ముండ్లపాడు గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. తొలుత నిర్వాహకులు అశోక్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం అశోక్‌రెడ్డి పోటీలను ప్రారంభించి క్రీడా కారులకు పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో క్రీడల కోసం మినీ స్టేడియాల నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. మళ్లీ టిడిపి అధికారంలోకి రాగానే గ్రామీణ క్రీడలకు మరింత ప్రోత్సహం అందిస్తామన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, నాయకులు గంజి వీరయ్య, బైలడుగు బాలయ్య యాదవ్, కడియం శేషగిరిరావు, దుత్తా బాలఈశ్వరయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు బొమ్మినేని వెంకటేశ్వర్లు, శివపురం మురళీ, మండ్ల రంగనాయకులు, శీలం కష్ణమూర్తి పాల్గొన్నారు.



సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పి నాగేశ్వరరావు

సర్పంచి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- సంతమాగులూరు

సంతమాగులూరు సర్పంచిగా పుచ్చకాయల నాగేశ్వరరావు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం ఇప్పటివరకు సర్పంచిగా పనిచేసిన జమ్ముల నాగరాజు రాజీనామా చేశారు. ఆయన స్థానంలో నాగేశ్వరరావు సర్పంచిగా ప్రమాణస్వీకారం చేశారు. సచివాలయం -1 లో ఉదయం 11 గంటలకు కార్యదర్శి డేగల రాజేశ్వరి ప్రమాణస్వీకారం చేయించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అట్లా పెద్ద వెంకటరెడ్డి, మార్తా ఏడుకొండలు, బండారు పుల్లారావు, కుంచాల వీరయ్య, ఇల్లూరి లక్ష్మీశేషు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సన్నెబోయిన గురు యాదవ్, ఆలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాధితులకు వంటసామాగ్రి అందజేస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

బాధితులకు రెడ్ క్రాస్ చేయూత

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని 27వ వార్డులో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ ద్వారా వంట సామాగ్రి, టార్పాలిన్ పట్ట, హైజిన్ కిట్లను రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అందజేశారు. అగ్నిప్రమాదంలో నిరాశ్రయులు అవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం నుండి అధికారుల ద్వారా సహాయం అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో సహాయం చేశామన్నారు. బాధిత కుటుంబాలకు దాతలు సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అబ్దుల్లా ఖాన్, రెడ్ క్రాస్ సభ్యులు అడుసుమల్లి ప్రభాకర్, సయ్యద్ కరిముల్లా, బ్లడ్ బ్యాంక్ మిషన్ టెక్నీషియన్ కారుమూరు లక్ష్మణ్ పాల్గొన్నారు.

28 నుంచి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - పంగులూరు

క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో ఈనెల 28, 29, 30తేదీల్లో ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజర్ ఎం పురుషోత్తం తెలిపారు. ఆడుదాం ఆంధ్ర స్ఫూర్తితో వైసిపి నాయకులు వైవి సుబ్బారెడ్డి ఆశీస్సులతో వైసిపి ఇన్చార్జి పానెం హనీమిరెడ్డి సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహకర బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన విజేతలకు రూ.50,116, రూ.40,116, రూ.30,116, రూ. 20,116, రూ.10,116లు నగదుతోపాటు షీల్డ్ ఇవ్వను న్నట్లు తెలిపారు. పోటీలు నాకౌట్ పద్ధతిలో షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని తెలిపారు. ఫ్లెడ్ లైట్ల వెలుగులో నిబంధనల ప్రకారం జరుగుతాయని తెలిపారు. అనుభవజ్ఞు లైన పీఈటీలు పోటీలు నిర్వహిస్తారని అన్నారు. క్రీడా నిబంధనలకు లోబడే పోటీలు ఉంటాయని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తామన్నారు. ఎలాంటి ప్రవేశ రుసుం లేదన్నారు. ఆసక్తి లిగిన అభ్యర్థులు ఈ నెల 27లోపు 8142683054 నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రైతుల జాబితా విడుదల

ప్రజాశక్తి - పర్చూరు

పంట నష్ట పరిహార జాబితాలను సరి చూసుకునేందుకు మండలంలోని నూతలపాడు, చింతగుతల పాలెం, కొల్లావారిపలెం గ్రామాలలోని ఆర్‌బికెల్లో ఇటీవల వచ్చిన మిచాంగ్ తుఫాను వలన నష్టపోయిన పొగాకు, మిరప, మినుము, ప్రత్తి పంటల రైతుల వివరాలను సామాజిక తనిఖీ కోసం ఆర్‌బికెల్లో జాబితాలను ప్రదర్శిస్తున్నట్లు ఎడిఎ మోహనరావు తెలిపారు. రైతులు తమ పేర్లను పరిశీలించుకోవాలని తెలిపారు. సవరణలు ఉంటే తెలియ చేయాలని కోరారు. సరిచేసి తుది జాబితా ఉన్నతాధికారులకు పంపుతామని చెప్పారు. శనగ పంట వేసుకుని నష్టపోయిన రైతులు తిరిగి శనగ పంట సాగుకు 80శాతం సబ్సిడీపై జెజి-11, కాక్2 విత్తనాలు ఇస్తామని తెలిపారు.

ఆర్‌బికెలో పేర్లు పరిశీలిస్తున్న రైతులు

అద్దంకి : మిచౌంగ్ తుఫాన్ వలన నష్టపోయిన రైతుల వివరాలు ఆర్‌బికెల వద్ద సామాజిక తనిఖీ కోసం జాబితాలు ఉంచినట్లు ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలో మినుము 118మంది రైతులకి 97.73 హెక్టార్లలో, మొక్కజొన్న 643 మంది రైతులకు 438.40 హెక్టార్లలో, వరి 398మంది రైతులకు 250.77హెక్టార్లలో, పొగాకు 59మంది రైతులకు 46.35హెక్టార్లలో, కంది 54మంది రైతులకు 30.83హెక్టార్లలో నష్టపోయినట్లు అంచనా వేసి సామాజిక తనిఖీ కొరకు జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. 1272మంది రైతులకు 864.08హెక్టార్లలో రూ.1.15కోట్ల వరకు పంట నష్ట పరిహారం కొరకు ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు. జాబితాలను రైతులు సరిచూసుకోవాలని కోరారు. సవరణలు ఉంటే అధికారులకు చెప్పి సరిచేసుకోవాలని కోరారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

క్రిస్టమస్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఆనందంగ ఉందని మాజీ కౌన్సిలర్ బత్తుల కోటేశ్వరరావు అన్నారు. స్థానిక శాంతినగర్‌లోని సెయింట్ మ్యాథుస్ లూథరన్ చర్చిలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి, పేదలకు చీరలు పంపిణీ చేశారు. పాస్టర్ కొమ్మిన నతానియేలు ప్రార్థన చేయించి దేవుని వాక్యం బోధించారు. కార్యక్రమంలో ప్రజా వేదిక వ్యవస్థాపకులు గుమ్మడి ఏసురత్నం, పైనం విల్సన్, పోలా సురేష్ పాల్గొన్నారు.

వేటపాలెం : క్రిస్టమస్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని కొమ్ము పాల్‌రాజ్ అన్నారు. రామకృష్ణాపురం పంచాయితీ వెనుక ఉన్న తన

దుస్తులు అందజేస్తున్న గుమ్మడి ఏసురత్నం

నివాసం వద్ద నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి, పేదలకు చీరలు పంపిణీ చేశారు . షీలాపాల్ ప్రార్థన చేయించి దేవుని వాక్యం బోధించారు. కార్యక్రమంలో కటకం శ్రీనివాసరావు, శవనం నాగేశ్వరరెడ్డి, ఆసాది అంజిరెడ్డి, నక్కల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరత

- పట్టించుకునే నాదుడే లేరు
- వైద్యం అందక ఇబ్బంది పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - అద్దంకి

గర్భిణీ స్త్రీలు వైద్యం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే వైద్యులు లేరనే సమాధానంతో విస్తుపోతున్నారు. గత కొద్ది నెలలుగా గర్భిణీలు ఎవరైనా సామాజిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లితే వైద్యులు సెలవులో ఉన్నారని చెప్పి పంపిచేస్తున్నారు. లెటర్ రాసి ఇస్తాము మీరు ఒంగోలు పెద్ద ఆసుపత్రికి వెళ్ళండని అక్కడి నర్సింగ్ సిబ్బంది సూచిస్తున్నారు. ఒంగోలులో అయితే అన్నీ పరికరాలు ఉంటాయని చెప్పడం గమనార్హం. గతంలో ఇక్కడ వైద్యం పొందిన గర్భిణీ మృతి తర్వాతనే ఇలా పంపిస్తున్నారనే విమర్శ వస్తుంది. ఇక అత్యవసర సేవల పరిస్థితి ఏంటి? అంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యశాలలోని అన్ని విభాగాల్లో 10మంది వైద్యులు ఉండగా అత్యవసర సేవలకు సుమారుగా ఆరుగురు వైద్యులు సేవలు అందిస్తారు. అయినా వైద్యులు లేరనే వినాల్సి వస్తుంది.

అద్దంకిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం

నియోజకవర్గ స్థాయి ఆసుపత్రి, రెండు జాతీయ రహదారులు దగ్గరగా వెళ్లే ప్రధాన పట్టణం. ప్రమాద బాధితుల్ని రక్షించే బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ప్రజలకు వైద్య సేవ అందించడానికి కష్ట నష్టాలనోర్చుకొని వైద్య వృత్తి చేపడితే ఇటీవల అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యులు దీనికి భిన్నంగా ప్రజలు రోగాల బారిన పడి వైద్య సహాయం కోసం సామాజిక కేంద్రానికి వెళితే వైద్యులు లేరు. పరికరాలు లేవు. పెద్ద ఆసుపత్రికి వెళ్ళండి. లెటర్ ఇస్తామని సమాధానం తప్ప వైద్య సహాయం అందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బుధవారం కూడా రోగులను పట్టించుకోకపోవడంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేసి అక్కడ నుంచి పంపించి వేశారు. ఈ సమస్యకు పరిస్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

స్వర్ణపాలెంలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్వర్ణపాలెంలో గ్రామానికి చెందిన బెల్లం హనుమంతరావు (74) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేసేందుకు అంగీకరించగా రోటరీ ఆధ్వర్యంలో శంకర కంటి వైద్యులు స్వర్ణపాలెం వచ్చి కార్నియాలను సేకరించారు.

బెల్లం హనుమంతరావు (ఫైల్)

నేత్రదానం చేసినందుకు హనుమంతరావు భార్య నాగభూషమ్మ, కుమారుడు వీరయ్య చౌదరి, నార్నె రంగను రోటరీ ప్రతినిధి సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లు, రోటరీ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు, చుండి సాంబశివరావు తదితరులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న జెవివి నాయకులు

బూదవాడ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పంగులూరు

మండల స్థాయి చెకుముకి పరీక్షలో మండలంలోని బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. భవనం శివాని, భవనం దివ్య, అలవల సుస్మిత ప్రథమ స్థానాన్ని సాధించారు. మండలంలోని నాలుగు పాఠశాలలకు చెందిన ఏడు సమూహాల విద్యార్థులు పోటీలకు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. జెవివి సభ్యులు తోట వెంకట నరసింహారావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో విద్యాదాత వడ్డవల్లి వీరనారాయణ, ఉపాధ్యాయులు శ్రీగిరి శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మానసిక వేదనతో విలేకరి మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సాక్షి దినపత్రిక రేపల్లె డివిజన్ స్టాఫ్ రిపోర్టర్ గడ్డం వాసు శుక్రవారం మృతి చెందారు. ఇటీవల ఆయన భార్య మరణంతో మానసికంగా కుంగిపోయి మృతి చెందారు. ఆయనకు ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

విలేకరి గడ్డం వాసు

దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పనిచేసిన ఆయన మృతి పట్ల ప్రజలు, అధికారులు, విలేకరులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం నాయకులు సిహెచ్ మనిలాల్, వైసిపి కన్వీనర్ గడ్డం కృష్ణ నివాళులర్పించారు.

ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న సర్పంచి దేవరకొండ రాము

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - అమర్తలూరు (చెరుకుపల్లి)

నూతన ఆరోగ్యశ్రీ విధానం ద్వారా ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని సర్పంచ్ దేవరకొండ రాము అన్నారు. ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను శుక్రవారం స్థానిక సచివాలయంలో ఎంపీపీ రాపర్ల నరేంద్ర కుమార్ చేతుల మీదుగా 900కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్డు ద్వారా గరిష్టంగా రూ.25లక్షల వరకు వైద్యం పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఒ షేక్ మహబూబ్ సుభాని, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రమేష్ ల్యాబ్ క్యాలండర్ ఆవిష్కరిస్తున్న డిఎస్‌పి ప్రసాదరావు

రమేష్ ల్యాబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - చీరాల

కరోనా వంటి విపత్కాల పరిస్థితుల్లో రమేష్ డయాగ్నస్టిక్ ల్యాబ్ ముందుకు వచ్చి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు సమకూర్చడటం అభినందనీయమని డిఎస్పీ ప్రసాదరావు అన్నారు. స్థానిక ల్యాబ్ ఆవరణలో శుక్రవారం నూతన క్యాలెండర్ ఆవిష్కచారు. సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. జివిఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాధన, డాక్టర్ నోవారమా ఏంజెల్ సెమీ క్రిస్మస్ ప్రార్థన చేశారు. కార్యక్రమంలో ఆనంద్, సుమలత, సౌందర్య, సూర్య, షాజహాన్, ల్యాబ్ మేనేజర్ బోసు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు సారధి

పశు వైద్య క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామాల్లో పశు వైద్యశాలలకు ప్రభుత్వం తెచ్చిన క్లస్టర్ నిర్ణయంతో పశు వైద్యాలల ఉనికి కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ నాన్ గ్యాడ్యుయేట్ వెటర్నియన్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఆర్వి సారధి అన్నారు. స్థానిక ఎన్జీఓ హోంలో శుక్రవారం జరిగిన నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నియన్స్ ఫెడరేషన్ నూతన అడ హక్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారా వెటర్నరీ సిబ్బందిని ఒత్తిడికి గురిచేస్తుందని అన్నారు. వారి సేవలను కించపరిచే విధంగా పశు వైద్యంలో అనేక మార్పులు చేశారని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇబ్బందికరంగా మారుతోందని అన్నారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. క్లస్టర్ వ్యవస్థ నుండి గ్రామీణ పశువైద్యశాలల ఉనికిని కాపాడాలని కోరారు. ఈ అంశంపై పారా వెటర్నరీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా ఏకతాటిపై ఉన్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించకపోతే సంఘం నిర్ణయం ప్రకారం ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు. సమావేశంలో నాయకులు రంజిత, రాజేష్, పాండురంగారావు, బిఆర్ వరప్రసాద్, శివ ప్రసాద్, బెనర్జీ, బి వెంకటేశ్వరరావు, శివ సుబ్బారావు పాల్గొన్నారు.

శానిటైర్లు పంపిణీ చేస్తున్న మామిడిపాక హరిప్రసాదరావు

శానిటైజర్ పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సూచన మేరకు కరోనా నియంత్రణకు 200 శానిటైజర్ బాటిళ్ళను డైరెక్టర్ మామిడిపక హరి ప్రసాదరావు శుక్రవారం పంపిణీ చేశారు. కరోన హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మాస్కులు, భౌతిక దూరం పాటించాలని కోరారు. కార్యక్రమంలో తవ్వ నారాయణ, తమ్మన శివశంకరరావు, మాధవి, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పరపాలెం రైల్వే గేటు మూత

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల పట్టణం ఉప్పరపాలెం రైల్వే గేటును వారం రోజులు పాటు మూసి వేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

మూతపడ్డ ఉప్పరపాలెం రైల్వే గేటు

ట్రాక్ మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా గేటును మూసి ఉంచన్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులకు పురస్కారాలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

జిల్లాలోని 42మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ప్రతిభా పురస్కారాల మహోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు గుంటూరు కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. స్థానిక చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగే మహోత్సవానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు, మాజీ ఎమ్మెల్సీ వి బాలసుబ్రమణ్యం, డిఇఒ పివిజె రామారావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు సాంబయ్య నాయక్, కాటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

విద్యార్థులను అభినందిస్తున్న గణిత ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - అద్దంకి

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 137వ జన్మదినం సందర్భంగా మండలంలోని సింగరకొండ కట్టా రామ కోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. విశ్రాంత గణిత శాస్త్ర జ్ఞాపకులు వి రామసుబ్బయ్య మాట్లాడుతూ రామానుజన్ జీవిత విశేషాలను, గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన కృషిని వివరించారు. ప్రిన్సిపాల్ వి మోహనరావు గణితం క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద చేశారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ సురేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంగులూరు : మండలంలోని బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలు, పరికల్పనలను ప్రదర్శించారు. ఆరో తరగతి నుండి 10వ తరగతి వరకు జరిగిన ప్రతిభా పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు, గణిత క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె బంగారుకొండ, భౌతిక శాస్త్ర సోమశేఖర్, గణిత ఉపాధ్యాయులు బివిఎస్ విఠలేశ్వరరావు, పి లీలావతి, జి సురేష్ బాబు పాల్గొన్నారు.

చినగంజాం : కడవకుదురు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. హెచ్ఎం కె రామారావు అధ్యక్షతన జరిగిన సభలో చిన్నగంజాం హెచ్ఎం వై రత్నకుమారి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజం పుట్టిన రోజును గణిత దినోత్సవంగా దేశంలో జరుపుకుంటూ రామానుజం చేసిన సేవలను కొనియాడుతామని అన్నారు. గణితం బోధిస్తున్న ఎస్ ప్రసాద్, ఎస్వి శివయ్య క్విజ్ పోటీ నిర్వహించి బహుమతలు అందించారు. కార్యక్రమంలో సర్వశ్రీ, సిచ్ హెలెన్ రూతు, పి కవిత, ఎస్‌కె జరీనా తాజ్, పి త్రిపురాంతకరావు, జె శ్రీనివాసరావు, టి సంపతమ్మ, అరుణ్ కుమార్, లక్ష్మీ, దేవబిక్షం పాల్గొన్నారు.

వేటపాలెం : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాయనపల్లి ఈస్ట్ పాఠశాలలో శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా గణిత దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు బట్ట మోహనరావు సభకు అధ్యక్షత వహించారు. పట్టబద్ధుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, రోటరీ క్లబ్ కార్యదర్శి వెంకట సురేష్ బాబు మాట్లాడుతూ గణితంలో రామానుజా చార్యులు ప్రపంచ స్థాయి మేధావి అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బట్ట శివప్రసాద్, మస్తాన్ వలి, కృష్ణ కుమారి, కల్పన, ఉక్కు మనిషి కమిటీ అధ్యక్షులు దుగ్గి రామచంద్రరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : మండలంలోని పావులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో గణిత దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఎంఇఒ రాఘవయ్య, శ్రీనివాసరావు హాజరై ఎగ్జిబిషన్ ప్రారంభించారు. హెచ్ఎం ఎం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల గణిత మోడల్స్, గణిత ముగ్గులను ప్రశంశించారు.

రేపల్లె : పట్టణంలోని రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆధునిక ప్రపంచంలో గణంతంకు ఉన్న ప్రాధాన్యత వివరించి ఆసక్తి కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పాఠశాల కరస్పాండెంట్ కుర్రా అవర్ణ పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు రకరకాల ప్రాజెక్టు వర్క్‌లను తయారు చేసి పాఠశాల ప్రాంగణంలో అందంగా అలంకరించి ప్రదర్శించారు. గణిత ప్రశ్నల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పంగులూరులో గణిత్ క్విజ్‌లో విద్యార్థులకు బహుమతులు

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని అక్కాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు 22మందికి జగనన్న విద్యాకానుకలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన టాబ్‌లను హెచ్ఎం భవనం బద్రిరెడ్డి శుక్రవారం అందజేశారు. విద్యార్థులు టాబ్‌లను పాఠ్యాంశాలకు మాత్రమే వాడాలని అన్నారు. విద్యార్థులకు సాంకేతిక చదువులు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం రూ.కోట్ల విలువైన ట్యాబ్‌లు ఉచితంగా అందజేస్తుందని అన్నారు. ట్యాబ్ వెనుక గల బార్ కోడ్, సీరియల్ నెంబరు స్టిక్కర్ తొలగించరాదని అన్నారు. బైజూస్ యాప్ ద్వారా పాఠాలను సులభంగా అర్థం చేసుకోవడం కోసం ఇస్తున్నట్లు తెలిపారు. ట్యాబ్‌ను ఇతర సమాచారం కోసం వినియోగిస్తే విద్యార్థుల చైల్డ్ ఐడి ద్వారా తెలిసిపోతుందని అన్నారు. ట్యాబ్‌ను 10వ తరగతి వరకు వాడుకోవాలి

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న భవనం బద్రిరెడ్డి

కాబట్టి జాగ్రత్తగా భద్రపర్చకోవాలని సూచించారు. పాఠశాలకు రాకుంటే ట్యాబ్‌ను హెచ్ఎంకు విధిగా అప్పగించాలని అన్నారు. సాంకేతిక సమస్య వస్తే తెలియజేయాలని అన్నారు. కాక్రమంలో శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాల సుబ్రమణ్యం, కమురున్నిసా బేగం పాల్గొన్నారు.

సాంప్రదాయ పద్ధతుల్లో 'నానో టెక్నాలజీ'

ప్రజాశక్తి - చీరాల

సాంప్రదాయ పద్ధతుల్లో నానో టెక్నాలజీ ఇమిడి ఉందని, అందరూ పర్యావరణ హితమైన పద్ధతుల పాటించాలని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫేసర్ జి సావిత్రమ్మ పేర్కొన్నారు. స్థానిక వైఎ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రమణమ్మ అధ్యక్షతన కళాశాల వృక్షశాస్త్రం, సూక్ష్మ జీవశాస్త్రం విభాగాలు సంయుక్తంగా గ్రీన్ టెక్నాలజీ ఎన్విరాన్మెంటల్ సస్టైనబిలిటీ అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో మాట్లాడారు. కోయంబత్తూరు డాక్టర్ భారతీయర్ విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ కె చిత్ర, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ శశికళ హాజరయ్యారు. సాంప్రదాయ పద్ధతుల్లో నానో టెక్నాలజీ ఇమిడి ఉందని అన్నారు. అనంతరం వివిధ కళాశాల నుండి హాజరైన అధ్యాపకులు గ్రీన్ టెక్నాలజీ సంబంధిత అంశాలను వివరించారు.

సదస్సులో ప్రొఫెసర్ జి సావిత్రమ్మ

పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ ఎంఎల్ఎ ఆమంచి

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ప్రథమ ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు, పాస్టర్లకు నూతన వస్త్రాలు బహుకరించారు. సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో విజయవాడ పాస్టర్ పాల్ ఇమ్మానియేల్, ఎఎంసి జువ్వ శివరాం, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జడ్పీ వైస్ చైర్మన్ కుమారుడు సన్నీ, మార్టూరు ఎంపీపీ, ఇంకొల్లు కన్వీనర్ బండారు ప్రభాకరరావు, జెఎసి కన్వీనర్ ముప్పాళ్ళ రాఘవయ్యరావు, ఎంపిపి బండారు అనూష, ప్రసంగి, సతీష్, జెట్టి శంకర్, షమీమ్, మాలిక్, ఇమ్రాన్, పావులూరి సర్పంచ్ లుదియ, ప్రసాద్, గుది ఆదియ్యా, శ్రీనివాసరావు, రామకృష్ణారెడ్డి, గాజుల కోటేశ్వరరావు ప్రభుదాస్, మహేష్, ఎంపీటీసీ శిరోమణి, రాంబాబు, సుబ్బారెడ్డి పాలెం సర్పంచ్ సురేష్ రెడ్డి, నక్కలపాలెం సర్పంచ్ వేణు, జగన్, రాజగోపాల్ రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, నాగండ్ల సర్పంచ్ పద్మావతి, వెంకటేశ్వరరాజు, చిన్నిపూర్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ రామారావు

23న జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఈనెల 23న స్థానిక మున్సిపల్ హై స్కూల్లో జరుగుతుందని డిఇఒ పివిజె రామారావు తెలిపారు. ఇటీవల మండల స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు. మున్సిపల్ హైస్కూల్లో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో డిప్యూటి డిఇఒలు ఆర్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బాపట్ల ఎంఇఒ ఎస్ నిరంజన్, డి ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, జిల్లా అప్కాస్ట్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి, సికిందర్ మీర్జాన్ పాల్గొన్నారు.

బాధితుల స్థలం వివరాలు పరిశీలిస్తున్న నరేంద్రవర్మ

నివాస గృహాల తొలగింపు తగదు

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని 33వ వార్డు చెంగల రాయుడు తోటలో గత 70ఏళ్ళుగా నివాసం ఉంటున్న వారిని దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన స్థలంలో ఉంటున్నారని గృహాలను దేవదాయ శాఖ అధికారులు తొలగించాలని ప్రయత్నించడాన్ని నిలిపివేయాలని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ కోరారు. ఆయా గృహాల్లో నివసించే ప్రజలతో ఆయన శుక్రవారం మాట్లాడారు. 70ఏళ్లుగా లేని దేవాదాయ భూమి ఇప్పుడు గుర్తొచ్చిందాని ప్రశ్నించారు. ఇంటి పన్ను చెల్లిస్తూ, కరెంట్ బిల్లు కట్టుకుంటూ నివాసాలు ఉంటున్న పక్కా గృహాలను తొలగించాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. ప్రజలకు అండగా ఉంటామని అన్నారు.

ప్రభుత్వం స్పందించే వరకు పోరు

చెవిలో పూలతో 'సమగ్ర' ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-బాపట్ల

విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ, సమాన పనికి సమాన వేతనం అమలు చేసే వరకు పోరు తప్పదని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు స్పష్టం చేశారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా బాపట్ల కలెక్టరేట్ వద్ద మూడో రోజుకు చేరింది. శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు చెవిలో పూలు పెట్టుకొని తమ నిరసన తెలిపారు. ప్రధానంగా జీవో నెంబర్ 65ను రద్దు చేసి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను అమలుచేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో సర్వ శిక్ష ఉద్యోగులు విధులు మానేసి నిరసనకు దిగారన్నారు. విద్యా శాఖను ఉద్ధరిస్తామన్న ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పనిచేసే సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల స్థితిగతులను పట్టించుకోకపోవడం శోచనీయమని బాపట్ల జిల్లా సర్వ శిక్ష యూనియన్ అధ్యక్షులు టి.మాణిక్యరావు అన్నారు. సర్వ శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలన్నారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో జాన్ వెస్లీ, రమేష్, సాయికుమార్ ,జిల్లా స్థాయి సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఒంగోలులో అంబేద్కర్ విగ్రహానికి అర్జీ ఇస్తున్న ఉద్యోగులు

అంబేద్కర్ విగ్రహానికి వినతి

ఒంగోలు కలెక్టరేట్: సమగ్ర శిక్ష ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ జెఎసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మె 3వ రోజు పలు సంఘాల నేతలు సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరాటానికి మద్దతు తెలియజేశారు. సమ్మెకు జెఎసి ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎం.హరిబాబు అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ జిల్లా కుటుంబ సంక్షేను డైరెక్టర్ గోపి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలకు నైతిక, ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే నెరవేర్చాలని కోరారు. టిఎన్‌యుఎస్ ఉపాధ్యక్షుడు ఎన్‌వి నరసింహారావు మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేసే అన్ని విభాగాల వారి కి తప్పని సరిగా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ ఉపాధ్యాయులతో పాటు పనిచేస్తూ విద్యా రంగం లో కీలక మైన సమగ్ర శిక్ష ఉద్యోగులకు జీతాలు పెంచి ఒకటో తేదిన జీతాలు ఇవ్వాలని తెలిపారు. సమ్మెలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, జెఎసి జిల్లా కార్యదర్శి కళ్యాణి, సభ్యులు ఎన్.మధు, నరసింహం, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌పై దాడిని కనిపెట్టలేని ప్రధాని..

దేశ ప్రజలను ఏం రక్షిస్తాడు.?

- 146 మంది ఎంపీల సస్పెన్షన్ హేయం

- ఒంగోలు, బాపట్లలో వామపక్షాలు, కాంగ్రెస్ నేతల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పార్లమెంట్‌లో జరిగిన దాడిని కనిపెట్టలేని ప్రధాని దేశ ప్రజలను ఏ విధంగా రక్షిస్తాడని వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. అ ప్రజాస్వామ్యక పద్ధతిలో ఇండియా కూటమికి చెందిన 146 మంది ఎంపిలను పార్లమెంట్ నుండి బహిష్కరించటానికి నిరసనగా వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. అప్రజాస్వామిక పద్ధతిలో ఎంపిలపై బహిష్కరణ వేటు వేసిందన్నారు. కేవలం కార్పొరేట్ అనుకూల బిల్లులను ఆమోదం చేసుకునేందుకు బిజెపి ప్రభుత్వం ఎంపిలపై సస్పెన్షన్ వేటు వేసిందన్నారు. దేశ పార్లమెంట్‌లో జరుగుతున్న పరిణామాలను అందరూ గమనిస్తున్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే పార్లమెంట్‌లో దాడి జరిగిందన్నారు. ఇందుకు సమాధానం చెప్పాల్సిన ప్రధాని అందుకు విరుద్ధంగా ఇండియా కూటమికి చెందిన ఎంపిలపై వేటు వేయటం దుర్మార్గమన్నారు. పార్లమెంట్‌లో కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బిల్లులను పాస్ చేయించుకునేందుకు బిజెపి నియంతత్వ పోకడలతో ఎంపిలపై బహిష్కరణ వేటు వేసిందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో మోడీ దేశానికి, ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌కు అప్పనంగా అప్పగించడమే లక్ష్యంగా మోడీ పాలన సాగిందన్నారు. కేంద్రంలో బిజెపిని ఓడించటమే లక్ష్యంగా దేశంలోని 28 పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయన్నారు. వచ్చే ఎన్నికలలో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా ప్రజలు ఓట్లు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ పార్లమెంట్‌లో మూడంచెల భద్రతా ఏర్పాట్లు ఉంటాయన్నారు. అటువంటి భద్రత ఏర్పాట్లను అధిగమించి వ్యక్తులు పార్లమెంటులోకి చొరపడ్డారంటే అది కేంద్ర ప్రభుత్వ వైఫల్యమన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రమేష్, చీకటి శ్రీనివాసరావు, వి బాలకోటయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి, ఆర్ రామకష్ణ, ఎం విజయ, పి గోపి, జి గోపి, జి బాలకోటయ్య, ఎం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు దాసరి నాగలక్ష్మి, ప్రకాష్ పాల్గొన్నారు.

బాపట్లలో నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు

బాపట్లలో నిరసన

పార్లమెంట్ హౌస్‌లో రంగుల బాంబుల దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అడిగిన 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని సిపిఎం బాపట్ల సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆలిండియా కూటమి పిలుపు మేరకు వామపక్షాలతో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు బాపట్ల పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద పార్లమెంటులో ఎంపీలను సస్పెండ్ చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతలపాటి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. రాజ్యాంగంలో ప్రజాప్రతినిధులు సైతం మాట్లాడే హక్కుల కాలరాస్తూ కేంద్రం తీసుకుంటున్న అడ్డగోలు నిర్ణయాలను ప్రతి భారతీయ పౌరుడూ ఖండించాలన్నారు .దేశ రాజధాని పార్లమెంట్ భవన్లో జరిగిన దాడి కదా, మనకెందుకులే అని రాష్ట్రంలో వైసిపి, టిడిపి పార్టీలు దీనిపై స్పందించకపోవడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం పాలు చేయడమేనన్నారు. భవిష్యత్తులో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు కలిసి కట్టుగా సహాయ సహకారాలు అందించి కలిసిరావాలని కోరారు. నిరసనలో సిపిఎం నాయకులు వై.భాస్కరరావు, శరత్, కె.నాగేశ్వర రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, బాపట్ల ఏరియా కార్యదర్శి జేబీ శ్రీధర్ ,మాల మహానాడు అధికార ప్రతినిధి రోజన్ బాబు, ఎస్సీ ఎస్టీ ఆలిండియా అసోసియేషన్ నాయకులు కోటయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ గుదే రాజారావు పాల్గొన్నారు.

కోవిడ్ వేరియంట్ పట్ల

అప్రమత్తంగా ఉండండి

- జిజిహెచ్‌లో కోవిడ్ నమూనా పరీక్షల కేంద్రం

- 150 బెడ్లు సిద్ధం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జెఎన్1 కోవిడ్ వేరియెంట్‌ను ఎదుర్కొనేందుకు జిజిహెచ్‌లో అన్ని ఏర్పాట్లూ చేశామని, ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌ జిజిహెచ్‌లో చేస్తున్నామని, వేగంగా వ్యాపించే ఈ వేరియెంట్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ సూచనలతో జిజిహెచ్‌లో కోవిడ్ టెస్టింగ్ షెడ్‌ను శుక్రవారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా భగవాన్‌నాయక్ మాట్లాడుతూ కోవిడ్ టెస్టింగ్ షెడ్‌లో వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచామని తెలిపారు. సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ బి.తిరుమలరావు మాట్లాడుతూ కోవిడ్ కారణంగా ఏర్పడే అన్ని రకాల పరిస్థితులని ఎదుర్కొనేందుకు 150 బెడ్స్ సిద్ధం చేశామని, 200 వెంటిలేటర్స్, 900 కాన్సన్‌ట్రేటర్లు, 1000 ఆక్సిజన్ సిలిండర్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో కూడా కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని, అయితే వైద్యకళాశాలలో ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌ చేస్తున్నామని తెలిపారు, నమూనాలు సేకరించి వైద్య కళాశాలలోని ల్యాబ్‌లో పరీక్షలు జరుపుతామని తెలిపారు. ప్రజలు దూర ప్రాంతాలకు, నగరాలకు ప్రయాణాలు తగ్గించుకోవాలని, పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ తిరుమలరావు తెలిపారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని దూరం పాటించి, విధిగా మాస్క్ వాడాలని సూచించారు.

కరోనా టెస్టు చేస్తున్న వైద్యులు

సమస్యలు పరిష్కరించకపోతే

ఉద్యమం ఉధృతం

- సుప్రీం తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు..

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత 11 రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా శుక్రవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షత వహించారు. హాజరైన ప్రజా , కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం కనీసం తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇవ్వాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీలతో వెట్టి చాకిరి చేయించు కోవడం తప్ప వారికి ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయకుండా, వివిధ రకాల యాప్స్ పేరుతో ఇబ్బంది పెడుతుందన్నారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సేవ చేస్తున్న వీరికి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోగా గత నాలుగు సంవత్సరాల నుంచి ఇంటి అద్దెలు, కట్టెల బిల్లులు, ప్రయాణ భత్యాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. అంగన్‌వాడీల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

అంగన్‌వాడీలకు ఒళ్ళు బలిసిందని మాట్లాడిన బొబ్బిలి ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ అతను భేషరతుగా అంగన్‌వాడీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, మంత్రులు అంగన్‌వాడీల పట్ల దుష్ప్రచారం చేయడం మానుకోవాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకుంటామని ప్రభుత్వం ముందుగా వివరించకుండా వెంటనే సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు , ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యపరెడ్డి, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్స్ అండ్ రిప్రజెంటేటివ్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉదయ్ కిరణ్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జివి శేషయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె మాబు, వి బాలకోటయ్య, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల రమాదేవి పాల్గొన్నారు.